ప్రజాశక్తి

Vol. 2, no. 16

(Jan. 18, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 16

(Jan. 18, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 18—1—47 శనివారం [సంచిక 16

ఉపాధ్యాయుల సమ్మెలు

ప్రాథమికోపాధ్యాయులు జీతాల పెంపుదలకు దేశమంతటా సమ్మెలు ప్రారంభిస్తున్నారు. ఢిల్లీలో మునిసిపల్ పాఠశాలల్లోకూడా 18 వ తేదీనుంచి సమ్మె ప్రారంభమైంది. దీనితో, ఢిల్లీలోని అన్ని పాఠశాలలు బందుఅయాయి. వార్ధాలోనూ, జబల్పూరులోనూ 16 వ తేదీని ఉపాధ్యాయులు సమ్మె ప్రారంభించారు. కాన్పూరు ఉపాధ్యాయులు 24 వ తేదీనుంచి సమ్మె చేయడానికి తీర్మానించుకున్నారు.

కార్మిక నాయకుల్ని వదలాలి

యు. పి. కాంగ్రెసువాదుల రాయబారం

కాన్పూర్, జనవరి 16

కాన్పూరు కార్మికుల సమ్మె అంతకంతకు బిగుస్తూంది గాని, సడలడంలేదు. లక్షమందికి పైగా సమ్మెలో చేరారు.

స్థానిక కాంగ్రెసువాదులు మళ్ళీ ప్రధాన మంత్రి పంత్, కార్మిక మంత్రి కిద్వాయిల వద్దకు రాయబారం వెళ్ళారు. న్యాయంగా సమ్మెను పరిష్కరించి, పరిస్థితుల తీవ్రతను తగ్గించాలనీ, "కార్మిక నాయకులను విడిచిపెట్టాలనీ, కొల్లలపై విచారణ జరపాలనీ, కార్మికులు మీటింగులు పెట్టుకొనేటందుకు అనుమతించాలనీ వారు ప్రధానికి చెప్పారు.

కమ్యూనిస్టు ఆఫీసులపైదాడి: పటేల్ ప్రోత్సాహం?

పార్టీని నిషేధించే యత్నం

(మా విలేఖరి)

మద్రాసు, జనవరి 16

కొద్ది రోజులక్రితం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగులో అన్ని రాష్ట్రాలలో హద్దుపద్దూ లేకుండా సాగించబడుతూన్న నిర్బంధవిధానం విషయమై రాజాజీ చర్చ తీసుకొచ్చారట. పౌరసత్వపు హక్కులపై జరుగుతూన్న ఈ దాడిని అంగీకరించకూడదనీ, అది కాంగ్రెస్‌కే నష్టకరం అనీ, ఇది కొన్ని పార్టీలవారికిగల రాజకీయాభిప్రాలను నిషేధించడమే అవుతుందనీ, ఆయన వాదించారట. ఈ వాదాన్ని పండిట్ నెహ్రూ, మౌలానా అజాద్‌లు బలపరచారట.

కాని, పటేల్ దానికి అభ్యంతరం పెట్టాడట. అరెస్టులకు కారణాలు వేరేవుండవచ్చుననీ, ఆ వివరాలు తెలుసుకొనకుండే చర్చ చేయడం పనికిరాదనీ చెప్పాడట.

వేరువేరు రాష్ట్రాలనుంచి రిపోర్టులు తెప్పించుకొని తర్వాత చర్చించాలని చివరకు వర్కింగ్ కమిటీ నిశ్చయించినట్లు తెలుస్తూంది.

ఈ లోపున కమ్యూనిస్టు పార్టీమీద నేరారోపణలు చేసి, రాబోయే వర్కింగు కమిటీ సమావేశంనాటికి నిర్బంధవిధానం అవసరం అని చూపడానికి తగిన పరికరాలన్నీ కూర్చుకొనేటందుకై దేశం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులమీదా, కార్మికసంఘాల ఆఫీసులమీదా పటేల్ ప్రోత్సాహం వలననే ఈ దాడులు, సోదాలు జరిగినట్లు వూహించబడుతూంది.

ఈ వూహకు ఆధారం లేకపోలేదు. మద్రాసు రాష్ట్రంలో 8 వ తేదీన జరిగిన సోదాలు, అరెస్టులు మధుర మిల్లు కార్మికుల తగాయిదాసందర్భంలో జరిగినట్లుగా అప్పుడు చెప్పారు. కాని, ఆ అరెస్టులు, సోదాలు దేశం మొత్తంమీద 14 వ తేదీన జరిగిన వానిలో ఒక భాగం అయినట్లు పత్రికలలోను, ఆలిండియా రేడియోలోను నేడు తెలుపబడింది.

కమ్యూనిస్టుపార్టీపై తీసుకోవలసిన చర్యలను గురించి పటేల్ రాష్ట్ర ప్రధానులతో చర్చించాడట. పార్టీపై నిషేధం పెట్టాలని పట్టుపట్టినవారిలో బి. జి. ఖేర్ (బొంబాయి ప్రధాని) ఒకడట. కమ్యూనిస్టుపార్టీపై తాను అమలుపరుస్తూన్న నిర్బంధ విధానాన్ని సమర్థిస్తు కొంటూ ప్రకాశంగారు ఒక స్టేటుమెంటు తయారుచేస్తున్నారని తెలుస్తూంది.

తమకు సర్వాధికారాలున్నట్లయితే తాము కూడా ఈ కుట్రలో పాల్గొన్నట్లేనా?

"ఈ సోదాలు మిలిటరీకి సంబంధించిన విషయాలకు జరగలేదు. ప్రజాతంత్రశక్తుల్నీ ప్రజల పౌరసత్వహక్కుల్నీ అణచివేసేటందుకై ప్రభుత్వోద్యోగులు అవలంబిస్తూన్న విధానంలో ఒక భాగం ఇది. అభివృద్ధికర శక్తులపై ప్రజాతంత్ర వ్యతిరేకుల పోరాటం ప్రారంభమయింది. కమ్యూనిస్టులతో ప్రారంభమైన ఈ దాడి అతివాదాభిప్రాయాలుగల వారందరిమీదికి పాకుతుంది. ఈజిప్టు, ఇరాక్ మొదలైనచోట్ల సామ్రాజ్యవాదులు చేస్తూన్నదిదే.

"దేశభక్తిగల పార్టీలన్నీ ముందు రాబోతూన్న ప్రమాదాన్ని గుర్తించవలసి వుంది."

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలదే ఈపని

న్యూఢిల్లీ, జనవరి 16

బొంబాయి శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్. ఎల్. ఏ. అయిన కామ్రేడ్ డాంగే ఈవిధంగా చెప్పారు:

"దొంగ సారాకోసం జరిగేసోదాలాంటిది కాదిది. ఇదిఒక ముఖ్యమైన రాజకీయసమస్య.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు యీ దాడికి ప్రోత్సాహకర్తలు. దేశంలో వస్తూన్న ఆర్థిక దుస్థితిని వారు నివారించలేకపోయారు. కంగారు పట్టుకొంది. ఆలోపం ఎవరినెత్తినో రుద్దాలి. ప్రజాభిప్రాయాన్ని తప్పుదార్లు పట్టించడానికై కమ్యూనిస్టుపార్టీపై దాడిచేశారు."

సోవియటు మిత్రమండలి ఖండన

బొంబాయి, జనవరి 16

అఖిలభారత సోవియటు మిత్రమండలి ప్రధాన కార్యదర్శి పత్రికలకు యీ దిగువ ప్రకటన నిస్తున్నారు.

"కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీద 14 వ తేదీన పోలీసులు జరిపిన దాడిసమయంలో మా సంస్థను కమ్యూనిస్టుపార్టీయొక్క అనుబంధ సంస్థ అని చెప్పారు. అది తప్పు.

"సోవియటు మిత్రమండలి అన్నిపార్టీలవాళ్ళకీ ప్రవేశంవున్న సంస్థ. సోవియటు యూనియనుకూ, భారత దేశానికీ నడుమ మైత్రినీ, వైజ్ఞానిక సంబంధాలనూ పెంపొందించడమే ఈసంస్థయొక్క ఉద్దేశం."

ఈ సోదాలన్నిటికీ బాధ్యులెవరు?

డాక్టర్ అష్రాఫ్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 16

సుప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకుడు కె. ఎమ్ అష్రాఫ్ పత్రికా విలేఖరులతో ఈవిధంగాచెప్పారు.

"దేశం అన్నివేపులా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీదా, ట్రేడ్ యూనియన్ ఆఫీసులమీదా జరిగిన సోదాల వెనక ఒక పెద్దకుట్ర వుంది. వీటన్నిటికీ బాధ్యులెవరు? దేశరక్షణశాఖ ఈవిషయంలో మాకేమీసంబంధం లేదంటూంది. కాని, ఆ ప్రకటన తాత్కాలిక ప్రభుత్వాన్ని మరింత అసహాయ స్థితిలో పడేస్తూంది. దేశం అంతటా ఒకే పర్యాయం జరిగిన సోదాలు కేంద్రంలో అధికారంలోవున్న తమకు తెలియకుండా జరిగేటంత అసహాయస్థితిలో వున్నారా తాత్కాలిక ప్రభుత్వసభ్యులు? అల్లాకాక

సోదాలవిషయం మాకేమీ తెలియదు

పండిట్ నెహ్రూ తంతి

లండన్, జనవరి 16

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ఒకరైన కామ్రేడ్ రజనీపామీదత్ తాత్కాలిక ప్రభుత్వంలో ఉపాధ్యక్షులయిన పండిట్ నెహ్రూకు ఈదిగువ కేబుల్ పంపారు.

"కమ్యూనిస్టులపై జరిగిన దాడులను గురించి మేము ఆందోళన పడుతున్నాము. తాత్కాలికప్రభుత్వంలోని భారతీయమంత్రులే వీటిని అనుమతించారా?"

పండిట్ నెహ్రూ దీనికి ఈ క్రిందివిధంగా సమాధానం ఇచ్చారు:

"కమ్యూనిస్టులపై జరిగిన పోలీసు దాడులను గురించి మంత్రులు ఎరుగరు. అవి వారి అనుమతిపై జరగలేదు. బొంబాయిలోని ఒక వార్తా పత్రికపైవున్న ఒక కేసు విచారణ సందర్భంలో పోలీసులు ఈచర్య తీసుకొన్నారు."

తాత్కాలిక ప్రభుత్వ దృక్పథం ఏమిటి?

కాంగ్రెసు పత్రిక ప్రశ్న

కలకత్తా, జనవరి 16

14వ తేదీన దేశం అంతటా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులమీద జరిగిన దాడులను గురించి 'నేషనలిస్టు' అనే కాంగ్రెసు పత్రిక ఈవిధంగా వ్యాఖ్యానించింది:

"ఎప్పుడో ఆరునెలల క్రితం 'పీపుల్సు ఏజ్'లో ప్రకటించబడిన "ఆపరేషన్ అసైలమ్" అనే వ్యాసంకోసం ఈ దాడులు జరిగాయట. ఆ వ్యాసం ఒక్క 'పీపుల్సు ఏజ్'లోనే గాక ఇతర పత్రికలలో కూడా ప్రకటించబడింది. దానిలో మిలిటరీ రహస్యాలు బయటపెట్టారని చెప్తున్నారు. కాని ఆ విషయం అంత సులభంగా నమ్మివేయడానికి వీలులేదు. దాడులుజరిపిన పద్ధతులూ, వాటి స్వభావమూ చూస్తే అనుమానం కలిగిస్తున్నాయి. వాటికి వారు చెప్పే కారణం విశ్వసించ తగలేదు.

"సెంట్రల్ ఇంటెలిజెన్సుశాఖ (కేంద్ర సి.ఐ.డి. శాఖ) ఈసోదాలు చేయడానికి పూనుకుంది. జరిపించినదిరాష్ట్ర ప్రభుత్వాలేఅయినా, దేశంమొత్తంమీద అనేక ప్రదేశాలలో ఒకేమారుసోదాలుజరగడం చూస్తేవీటిఅన్నింటికీ కేంద్రంలోనే ఏర్పాట్లు జరిగి వుంటాయనీ,

(మిగతా 4 వ పేజీలో)

రాజ్యాంగసభకు హద్దులు

బ్రిటిష్ ప్రభుత్వం పెట్టినవి కావట!

విభేదాలవల్ల అవి అవసరమయాయట!

శంకర్రావుదేవ్ విపరీత వ్యాఖ్యానం

పూనా, జనవరి 16

కాంగ్రెసు కార్యదర్శి శంకర్రావుదేవ్ ఈవేళ ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

"అఖిలభారత కాంగ్రెసుకమిటీ జనవరి 6వ తేదీన ఆమోదించిన తీర్మానంలో బ్రిటిష్ ప్రభుత్వానికిగాని, ముస్లింలీగ్‌కిగాని, లొంగుబాటు లేదు. ఆ తీర్మానంవల్ల కాంగ్రెసు తన సిద్ధాంతాలనుగాని, ఆశయాలనుగాని, విడిచిపెట్టలేదు. రాజ్యాంగ నిర్మాణసభకు అన్ని మతాలవారి సహకారం పొందడానికే ఆ తీర్మానం చేయబడింది. అట్టి సహకారంతో రాజ్యాంగసభ తయారుచేయు చట్టం ప్రజలందరి ఆమోదాన్ని పొందుతుంది. హిందువుల్నీ, ముస్లింలనూ ఒకే వేదికమీదకు తీసుకురావడానికి కాంగ్రెసు చేసే ప్రయత్నాలు సఫలమైతే, అప్పుడు శాంతియుతంగా మనకు అధికారం లభిస్తుంది; 1942 పోరాటం ఆఖరు స్వాతంత్ర్య పోరాటం అవుతుంది. అలా జరక్కపోతే, మరొక పోరాటం అవసరమైనప్పుడు, అందుకు మనం వెనుకాడం.

లీగ్ కోర్కెలకు లొంగలేదు

"కాంగ్రెసు తీర్మానంవల్ల ముస్లింలీగ్ కోర్కెలకుకూడా మనం తల ఒగ్గలేదు. సెక్షన్ సమావేశాలలోపాల్గొనాలని కాంగ్రెస్ ఆదేశించినప్పటికీ, అన్నిరాష్ట్రాలకు రాష్ట్ర స్వపరిపాలన ఉంటుందనేవిషయాన్ని మరచిపోలేదు. కేంద్రంలో కొన్నిరక్షణ లుండాలని జిన్నా ఎలా కోరుతున్నాడో, అలాగే అస్సాంవంటి రాష్ట్రాలకు, పంజాబు సిక్కులకు కొన్ని రక్షణలు కావాలని కాంగ్రెసు తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఇష్టంలేని నిర్ణయాన్ని బలవంతంగా, పశుబలంతో ఆ రాష్ట్రంమీద రుద్దకూడదని కాంగ్రెసు స్పష్టంచేసింది. అస్సాం తరపున, సిక్కుల తరపునవిలబడిపోరాడుతామనిప్రకటించింది.

రాజ్యాంగసభకు సర్వాధికారాలు ఉన్నాయి

"రాజ్యాంగసభకు సర్వాధికారాలు ఉన్నాయి. అదొక స్వతంత్రసంస్థ. అయితే అది కొన్నిహద్దులలో వ్యవహరించవలసియుంది. ఈ హద్దులు బ్రిటిష్ ప్రభుత్వం వల్ల కలిగినవికావు. దేశంలో విభేదాలుండటంవల్ల అవి అవసరమయాయి. ఈ విభేదాలకు బ్రిటిష్‌ప్రభుత్వమే పూర్తిగా కారణం అనడానికి వీల్లేదు. ఎవరు కారణం అయినప్పటికీ, మనం వాస్తవిక పరిస్థితిని గుర్తించి వ్యవహరించాలి. రాజ్యాంగసభ మాత్రం బయటివారిజోక్యంలేని ఒక స్వతంత్రసంస్థ. ఇది యథార్థంకాదని రుజువు అయేవరకూ దానికి సర్వాధికారాలు ఉంటాయి.

"కాంగ్రెసు తనవిప్లవ పంథాకు తిలోదకాలిచ్చినట్లు కొందరు విమర్శిస్తున్నారు. ఇది సరికాదు. దేశస్వాతంత్ర్యంకొరకు కాంగ్రెసు ఎప్పుడూ పోరాడుతూనేవుంది. విప్లవ పద్ధతులూ, సంస్కరణల పద్ధతులుకూడా అనుసరిస్తోంది శాసనసభలలోగాని, బయటగాని, బ్రిటిష్ పెత్తనాన్ని నిర్మూలించడానికి ఎడతెగని పోరాటం చేస్తూంది. ఇప్పుడుకూడా, కాంగ్రెసు రాజీపాలనీ సవరించడంలేదు. విదేశీపాలకులు ఏసంకెళ్ళతో మనల్ని బంధించారో, వాటిని ఒక్కొక్కటిగా ఛేదిస్తూంది.

"స్వదేశీ సంస్థానాలలో పూర్తి బాధ్యతాయుత పరిపాలన ఏర్పడాలని కాంగ్రెసు కోరుతోంది. కాని, యీ రోజున రాజ్యాంగ చట్టం తయారుచేయడంలో సంస్థానాలకు కూడా కొంత బాధ్యత ఉంది. సంప్రతింపుల ద్వారానే అధికారం ప్రజలకు హస్తగతం కావడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తోంది. బ్రిటిషు పెత్తనం దేశంలో లేకుండా చేయడమే కాంగ్రెసుకు ప్రధానం. దీనిమీదే తన దృష్టిని కేంద్రీకరించి పనిచేస్తోంది. సంస్థానాలకు బ్రిటిష్ ప్రభుత్వమే వెన్నెముక. అందువల్ల మొదట బ్రిటిషు ప్రభుత్వం లేకుండా చేసిన తర్వాతే యితర పోరాటాలన్నీ ప్రారంభమవుతాయి."

ఫ్రాన్సు అధ్యక్ష ఎన్నిక

సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీలు కలసిపెట్టిన అభ్యర్థికి విజయం

పారిస్, జనవరి 16

ఈ వేళ ఫ్రెంచి శాసనసభ, కౌన్సిల్ (పై శాసనసభ) ల సంయుక్త సమావేశంలో ఫ్రెంచి రిపబ్లిక్కు అధ్యక్షుని ఎన్నిక జరిగింది.

సోషలిస్టులు, కమ్యూనిస్టులు కలిసి సోషలిస్టు నాయకుడయిన విన్‌సెంట్ ఆరియోల్‌ను అభ్యర్థిగా పెట్టారు. 452 వోట్లతో ఆరియోల్ ఎన్నుకోబడ్డారు.

కాథలిక్కు పార్టీవారు, ప్రస్తుతం కౌన్సిల్ అధ్యక్షుడుగా ఉన్న దిరైబ్సును నిలబెట్టారు. ఇతనికి 242 వోట్లు వచ్చాయి. రాడికల్ పార్టీ అభ్యర్థికి 122 వోట్లు వచ్చాయి.

మొన్నజరిగిన ఫ్రెంచిశాసనసభ అధ్యక్ష ఎన్నికలోకూడా కమ్యూనిస్టులు సోషలిస్టులు కలిసి ఆరియోల్‌ను నిలబెట్టారు. అప్పుడు కూడా ఆరియోల్ గెలిచాడు.

ఆరియోల్ ఇప్పుడు ఫ్రెంచి ప్రధానిని నియమిస్తాడు. అతను మంత్రివర్గాన్ని తయారు చేయాలి. ఆ మంత్రివర్గం అధికారంలోకి రాగానే బ్లుం తాత్కాలికమంత్రివర్గం రద్దవుతుంది.

ఫ్రెంచి కౌన్సిల్‌కు ఫ్రెంచి ఇండియానుంచి ఎన్నిక

పుదుచ్చేరి, జనవరి 14

ఫ్రెంచి రిపబ్లికన్ కౌన్సిల్‌కి (పై శాసనసభ) జరుగబోయే ఎన్నికలలో ఫ్రెంచి ఇండియానుంచి ఇద్దరు ప్రతినిధుల్ని పంపవలసి యుంది. జనవరి 26 న ఫ్రెంచి ఇండియా శాసనసభ వీరిద్దరినీ ఎన్నుకొంటుంది. ఇందులో మెజారిటీ ప్రజా పక్ష సంఘటన (నేషనల్ డెమాక్రటిక్ ఫ్రంటు)కు ఉంది. మొత్తం 44 గురు శాసనసభ్యుల్లో ఈ సంస్థకు చెందిన 33 గురు శాసనసభ్యులు 12 వ తేదీని సమావేశమై, కామ్రేడ్ వి. సుబ్బయ్యను, పక్కిర్‌స్వామిగారిని అభ్యర్థులుగా నిర్ణయించారు. 26 వ శాసనసభలో ఎన్నిక జరుగుతుంది.

వీట్-నామ్‌తో చర్చలు ప్రారంభించాలి

ఫ్రెంచి ప్రభుత్వంనిర్ణయం

పారిస్, జనవరి 16

బ్లుం తాత్కాలిక మంత్రివర్గం ఆఖరు సమావేశం జరిపింది. ఇండోచైనా నుండి తిరిగివచ్చిన వలసమంత్రి రిపోర్టు విన్నారు. రాజీవాతావరణంలో వీట్-నామ్‌తో తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలని తీర్మానించారు.

ఇండో చైనాకు అదనపు ఫ్రెంచి సేనలు

లండన్, జనవరి 17

1700 ఫ్రెంచి అదనపుసేనలతోనూ, 3 వేలటన్నుల యుద్ధసామగ్రితోను మరొక ఫ్రెంచినావ చైనాకు బయలుదేరింది. మరికొంతమంది సైనికులను ఎక్కించుకోడానికి ఈనావ దారిలో అల్జీర్సు వద్ద ఆగింది.

ప్రజాశక్తి
1947 జనవరి 18: శనివారం

పౌరసత్వాలపై దాడిని అరికట్టాలి

కొల్లాపూరు సమ్మె సాగుతూనే వుంది

కొల్హాపూరు, జనవరి 16

నోటీసుబోర్డుమీదకూడా 144 సె. ప్రయోగమా!

ఏలూరు, జనవరి 16

యల్. ఐ. యం. విద్యార్థుల సమ్మె

మద్రాసు, జనవరి 16

ప్రజామంత్రుల మూగనోము

పోలీసు దౌష్ట్యాలకు మంత్రులే బాధ్యులా?

కాంగ్రెసు మంత్రులు ప్రజలకు సమాధాన మిచ్చితీరాలి

బెజవాడ, జనవరి 16

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షుని ఖండన

బెజవాడ, జనవరి 16

కమ్యూనిస్టు ఆఫీసులపైదాడులు

గుంటూరు సభలో ఖండన

గుంటూరు, జనవరి 16

కాంగ్రెసు మంత్రులు వెంటనే కదలాలి

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, జనవరి 16

మాచికొండలో విద్యార్థుల సభ

మాచికొండ, జనవరి 14

నందిగామ స్కూలును హెడ్‌మాస్టర్ మూసివేసాడు

నందిగామ, జనవరి 16

మధుర విద్యార్థిసమ్మె

విద్యార్థి కాంగ్రెసు నాయకుల అరెస్టువల్ల నిరసన

మధుర, జనవరి 16

పాలకొల్లు విద్యార్థులో విజయం

పాలకొల్లు, జనవరి 16



చీకట్లో చిందులాట! ఆంధ్రపత్రిక అనువాదం!

కలకత్తాలో ట్రాంకార్మికుల సమ్మె

ప్రారంభించాలని నిర్ణయం

కలకత్తా, జనవరి 16

సమ్మెకు కారణమెవరు?

కమ్యూనిస్టులా లేక యజమాన్ల నిరంకుశమా?

తుమ్మపాల కార్మికుల సమ్మెనోటీసు ఏమి ఋజువు చేస్తున్నది

అనకాపల్లి, జనవరి 17

అంధ్ర ట్రేడుయూని యన్ కౌన్సిలు ప్రకటన

బెజవాడ, జనవరి 15

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు ద్వితీయ మహాసభ

ఒంగోలు, జనవరి 16

కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళాలు

రాజమండ్రి, జనవరి 15

నైజాం ప్రజలకు విరాళాలు

కాటూరు బాలసంఘం

కాటూరు, జనవరి 16

మహిళా సంఘం

కాటూరు, జనవరి 17

కైకలూరులో యువజనుల సంక్రాంతి కార్యక్రమం

కైకలూరు, జనవరి 17

రాష్ట్ర వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం

బెజవాడ, జనవరి 16

కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం

బెజవాడలో జనవరి 21 న

బెజవాడ, జనవరి 16

ఇనాం రైతులు మేల్కొండి!

రాబోయే జమీందారీ బిల్లు: 3000 మేజరు ఈనాం గ్రామాలకు చెందిన రైతులనోట్లో మట్టి

బెజవాడ, జనవరి 16

పొగాకు రైతులకు రెమిషన్లు ఇవ్వాలి

మంతెనపాలెం, జనవరి 16

వేరుశనగధరమ 3రు నిర్ణయించాలి

కరీంనగర్, జనవరి 16

విశాఖజిల్లా విభజన

విశాఖపట్నం, జనవరి 14

బ్లాక్‌మార్కెట్

గుంటూరు, జనవరి 16

బెజవాడ మార్కెటులో పులవలు

బెజవాడ, జనవరి

బర్మా చర్చలలో విషమ సమస్యలు

లండన్, జనవరి 16

బర్మా ప్రభుత్వ ప్రతినిధులకూ, బ్రిటిషు ప్రభుత్వప్రతినిధులకూమధ్య నేడు 2 గంటల కాలం చర్చలు జరిగినాయి. మెమొరాండంలో ఎత్తుకొన్న సమస్యలన్నింటిమీదా ప్రాథమిక చర్చలు జరిగాయి. ఏవిషయంమీదా యింకా నిర్ణయాలు జరగలేదు.

1935 నాటి రాజ్యాంగచట్టం ప్రకారం రాజ్యాంగసభ ఎన్నికలు జరగాలంటూ బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులన్నమాట బర్మా నాయకులకు ఎంతమాత్రం నచ్చలేదు. బర్మాకు ఏడాదిగడువులో స్వతంత్రం యివ్వాలి. దాని కోసం ప్రత్యక్ష ఓటింగు పద్ధతిద్వారా రాజ్యాంగసభను ఏర్పరచాలని వారి అభిప్రాయం. ఓటర్లకు వుండవలసిన వయస్సు సం. 21 అంటూ బ్రిటిషు ప్రభుత్వం లోగడ నిర్ణయించింది. ఆ నిర్ణయం తమకు ఇష్టంలేకపోయినా వెంటనే రాజ్యాంగ సభకు ఎన్నికలు జరిపేపక్షంలో బర్మా నాయకులు ఆ విషయమై ఒత్తిడి చేయరని తెలుస్తోంది

బర్మాలోని తల్లిదండ్రులకు పుట్టినబిడ్డలూ బర్మాలోనే పెరిగినవారూ మాత్రమే బర్మీయులు. వారికే వోటుహక్కు వుండాలని ఇతర దేశాలవారు తమ దేశవిషయాలలో జోక్యం చేసుకొనే హక్కు వుండరాదనీ బర్మా నాయకులు అంటున్నారు. ఇది చాలా గడ్డు సమస్యేనని విషయజ్ఞులు అంటున్నారు.

బర్మా కార్యదర్శి (స్టేట్ సెక్రటరీ) కార్యాలయాన్ని రద్దుచేసి దానికిగల అధికారాలన్నీ బర్మా ప్రభుత్వ కార్యవర్గానికే వప్పచెప్పాలనే విషయాన్ని బర్మానాయకులు చర్చలలో లేవదీస్తున్నారు. ప్రస్తుతం బర్మా ఆఫీసు గవర్నరుద్వారా తన అధికారాన్ని చలాయిస్తోంది. అది స్వతంత్రప్రభుత్వ లక్షణం కాదని వారు వాదించబోతున్నారు. ఇది కూడా తేలడం కష్టమైనదే.

ఇవిగాక ఇంకాకొన్ని సమస్యలు కష్టతరమైనవి వున్నాయి.

విదేశవ్యవహారశాఖను, దేశరక్షణశాఖలను [illegible] కార్యవర్గానికి వొప్పచెప్పాలి: నేడు [illegible] రుచేతిలోవున్న సరిహద్దు ప్రాంతాల [illegible] విషయం తేలాలి: తాత్కాలిక ప్రభుత్వానికి సర్వాధికారాలనూ వప్పచెప్పాలి—మొదలైన సమస్యలపై నిర్ణయాలు జరగడం కష్టమే.

ముందువారమంతా చర్చలు నడుస్తాయని బర్మాఆఫీసు ప్రకటించింది.

(మొదట పేజీ తరువాయి)

సెంట్రల్ ఇంటెలిజెన్సు బ్యూరో సర్దేశాలను బట్టే ఈ సోదాలు జరిగినాయని వూహించవలసి ఉంది. పైనచెప్పిన వ్యాసంలో ప్రభుత్వానికి నష్టం కలిగించే విషయాలున్నాయని తెలుసుకోవడానికి ఆరునెలలు పట్టడం ఆశ్చర్యపడవలసిన సంగతే. సెంట్రల్ ఇంటెలిజెన్సు శాఖవారిలో అంత చురుకుదనం వుందన్నమాట! ఈ సోదాలు, ఈ అరెస్టులు 'పీపుల్స ఏజ్' లోని వ్యాసంకోసమే జరిగివుంటే, ఆ వ్యాసాన్ని వేసిన ఇతర పత్రికల ఆఫీసులపై పోలీసులు ఎందుకు దాడి చెయ్యలేదు? ఈ విషయాన్ని చులకనగా త్రోసి పుచ్చడానికి వీలులేదు దేశంలో వృద్ధిపొందుతూన్న అభివారకశక్తుల్ని నాశనంచేయడానికై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలోని ఇంటెలిజెన్సు బ్యూరో ఒక విక్లిష్ట పద్ధతిలో ప్రయత్నిస్తూందని దీనివల్ల తెలుస్తూంది. ఈపరిస్థితులు చాలా ఆందోళన కలిగిస్తూన్నాయి. ఈ విషయంలో తాత్కాలిక ప్రభుత్వంయొక్క దృక్పథం ఏమిటి?—అనే ప్రశ్న వస్తూంది. సెంట్రల్ ఇంటలిజెన్సు బ్యూరోఅనండి, ఇంపీరియల్ ఇంటెలిజెన్సు బ్యూరోఅనండి, ఈ పేరుగలశాఖ తాత్కాలిక ప్రభుత్వంయొక్క దేశ రక్షణశాఖా మంత్రి అధికారంలోనే వుందా?"

●

ఘ(రపు పందెములలో జూదంపై నిషేధం

మద్రాసు, జనవరి 16

[illegible]రపు పందాలలో పైపందాలు వార్త[illegible] నిషేధిస్తూ మద్రాసు ప్రభుత్వం ఒక [illegible] ప్రకటించింది.

కొరియాలో అమెరికా కుట్ర

అగ్రరాజ్య నిర్ణయానికి విరుద్ధంగా

సియోల్ (కొరియా), జనవరి 16

కొరియాలో ప్రజాతంత్ర సంస్కరణలను తెచ్చి స్వతంత్ర ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పరచడానికి కృషిచేయాలనీ, ఈ లోగా కొరియా సోవియటు-అమెరికా సంయుక్త ధర్మకర్తృత్వం కింద ఉండాలనీ వెనుక మాస్కో సమావేశంలో రష్యా, అమెరికా, బ్రిటిషు ప్రభుత్వాలు నిర్ణయించాయి.

ఇప్పుడు కొరియాలో ఉత్తరభాగం సోవియటు అధీనంలోనూ, దక్షిణభాగం అమెరికా కింద ఉన్నాయి. ఉత్తరభాగంలో సోవియటు అధికారులు ప్రజాతంత్ర పద్ధతులపై వ్యవసాయ సంస్కరణలు మొదలయిన వాటిని కొనసాగిస్తున్నారు. దక్షిణాన అలాంటిదేమీ లేదు.

ఇప్పుడు అగ్రరాజ్య నిర్ణయాన్ని రద్దు చేయించాలనే ఉద్దేశంతో అమెరికా కొరియాలో కుట్రలు సాగిస్తూంది. "కొరియా ఎవ్వరి ధర్మకర్తృత్వంకిందా ఉండకూడదు వెంటనే స్వతంత్రరాజ్యంగా ప్రకటింపబడాలి" అని అంటూ జనవరి 18 న, మార్చి 1 న, ప్రదర్శనలు జరపవలసిందని అభివృద్ధి నిరోధక పార్టీలను ప్రోత్సహించింది.

ఈవేళ, అమెరికా పలుకుబడికింద ఉన్న కొన్ని అభివృద్ధి నిరోధక సంస్థలు సమావేశమై రష్యాకు, అమెరికాకు రాయబారాలను పంపడానికితీర్మానించాయి. కొరియాను ఏకఖండంగాచేసి వెంటనే స్వాతంత్ర్యం ప్రకటించాలనీ, అగ్రరాజ్య నిర్ణయాన్ని రద్దు చేయాలనీ వీరు కోరుతారట. ఉత్తరభాగంలోని ప్రజాతంత్ర సంస్కరణలు రద్దు అవాలని వీరి భావం. మాస్కో నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దేశమంతటా ఒక ఉద్యమం నడపాలనికూడా వీరు నిర్ణయించారు.

చైనా అంతటినీ తమ వలసదేశంగా చేసుకోడానికి ప్రయత్నిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదులు, కొరియానుకూడా కలుపుకోడానికి ఈ విధంగా కుట్రలు సాగిస్తున్నారు.

రట. అంతేకాదట. జావా, సుమత్రాల్లో తీవ్ర యుద్ధాలకు సన్నాహాలుకూడా జరిగాయట డచ్చివారు. ముందుగానే తెలుసుకొని, దెబ్బ తీయడంవల్ల అది జరక్కుండా పోయిందట. ఈవిధంగా, సుదాన్ మొదలయిన రంగాల్లో తాము సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాలను డచ్చివారు సమర్థించుకోజూస్తున్నారు.

డచ్చి సామ్రాజ్యవాదుల దురాక్రమణ ధోరణిని ఇండొనీషియా సర్వసేనాధిపతీ, ఉపాధ్యక్షుడూ ఇటీవల తీవ్రంగాఖండించారు. ఏహో చిన్న పొరపాట్లు జరిగివుంటే ఉండవచ్చును గాని, ఒడంబడికను భంగపరిచే ఉద్దేశం తమకు లేనేలేదని డచ్చిఅధికారులు జవాబుగా ఒక ప్రకటన చేశారు. తమ విషయంలో ఇండొనీషియా వారికి ఏలాంటి అనుమానాలు వుండనక్కరలేదట.

మళ్లా సంప్రతింపులకు కొమింటాంగ్ ఏర్పాట్లు

నాన్‌కింగ్, జనవరి 16

చైనా కమ్యూనిస్టుపార్టీతో కొమింటాంగ్ ప్రభుత్వం తిరిగి సంప్రతింపులు జరపాలనుకుంటూంది. ఇందుకు తమ ప్రత్యేక రాయబారిగా సింకియాంగ్ రాష్ట్ర గవర్నరయిన చిచుంగ్‌ను నియమించారు. ఈ విషయాన్ని అమెరికా రాయబారిద్వారా కమ్యూనిస్టు అధికారులకు తెలిపారు. దీనికి కమ్యూనిస్టుల జవాబింకా రాలేదు.

తిరిగి రాయబారాలు జరపాలంటే, కొమింటాంగ్ ప్రభుత్వం తన సేనలను 1946 జనవరి మొదటితేదీనాటి స్థానాలకు మరలించడానికీ, మొన్నటి బూటకపు రాజ్యాంగసమావేశం చేసిన రాజ్యాంగ చట్టాన్ని రద్దు చేయడానికీ ముందుగా అంగీకరించాలని కమ్యూనిస్టులు ఇదివరకే స్పష్టంగా ప్రకటించారు.

ఇండొనీషియాపై తిరిగి దురాక్రమణకు డచ్చి తహతహలు

బటేవియా, జనవరి 15

ఇండొనీషియా ప్రజాప్రభుత్వంతో లోగడ చేసుకున్న ఒడంబడికను కాలదన్ని, తిరిగి దురాక్రమణను ప్రారంభించడానికి డచ్చివారు సిద్ధపడుతున్నట్లుంది. దీనికినాందీప్రస్తావనగా, ఇండొనీషియాసేనలే ప్రతిరోజూ ఒడంబడికకు భిన్నంగా ఘర్షణలుసాగిస్తున్నాయనిఈవేళ డచ్చి అధికారులొక ప్రకటన చేశారు. డచ్చిప్రాంతాలపై ఏరంగులుకూడా ప్రేల్చుతున్నారట. నవంబరు మొదటి తేదీ మొదలు ఒకటి రోగా 850 సార్లు ఇండొనీషియన్లు ఒడంబడికను భంగపరిచా

ఆయుధవిసర్జనకు కాలయాపనకోసం సామ్రాజ్యవాదుల ఎత్తు

న్యూయార్కు, జనవరి 16

భద్రతా సంఘ సమావేశం నిన్న న్యూయార్కులో ప్రారంభమయింది

ఆయుధవిసర్జనను గురించి మొట్టమొదట చర్చించాలని సోవియటు ప్రతినిధి సూచించాడు. ఆ సమస్యను ఫిబ్రవరి 4 వరకు వాయిదా వేయాలనీ, 'పరమాణు ఉపసంఘ నివేదికను' ముందుగాచర్చించాలని అమెరికా ప్రతినిధి ఎదురుసూచన చేశాడు. చైనా, బ్రిటన్ ప్రతినిధులు ఇతనిని బలపరిచారు.

ఇద్దరి సూచనలనూ సమన్వయపరచడానికంటూ ఆస్ట్రేలియా ప్రతినిధి ఒక సూచన చేశాడు. ఆయుధ విసర్జనను గురించి తగు సూచనలు తయారుచేయడానికి ఒక కమీషన్ను నియమించాలనీ, అటం అయుధాల నిషేధాన్ని గురించీ. అటంశక్తి కంట్రోలునుగురించీ పరమాణు ఉపసంఘం నిబంధనావళిని తయారుచేయాలనీ (ఈ పని భద్రతా సంఘం చేయాలని మిత్రరాజ్య సమావేశ నిర్ణయం), భద్రతా సంఘంయొక్క మిలిటరీఅవసరాలనుగురించి మిలిటరీఉపసంఘం తగు సూచనల చేయాలనీ, ఇదంతా ఏప్రిల్ 30 నాటికి తయారుకావాలనీ ఈసూచన.

ఏది ముందు చర్చించాలనే విషయమై నిర్ణయం రేపటికి వాయిదావేశారు.

జర్మనీతో శాంతి ఒడంబడికకు తొలి చర్చలు

లండన్, జనవరి 15

జర్మనీ-ఆస్ట్రియాలతో శాంతి ఒడంబడికలను గురించి తొలి చర్చలు జరపడానికి బ్రిటన్, అమెరికా, సోవియటు, ఫ్రాన్సు విదేశాంగ సహాయక మంత్రుల సమావేశం లండనులో ప్రారంభమయింది. ప్రతిరోజూ ఉదయంపూట జర్మనీని గురించీ, మధ్యాహ్నం ఆస్ట్రియాను గురించీ చర్చించాలని బ్రిటిష్ ప్రతినిధి విలియం స్ట్రాంగ్ సన్న సూచించాడు. ముందుగా జర్మనీని గురించి చర్చ పూర్తిచేసి, ఆస్ట్రియా విషయం తీసుకోవాలని సోవియటు ప్రతినిధి గుసెవ్ సూచించాడు. ఈవేళ జర్మనీని గురించీ, గురువారం ఆస్ట్రియాను గురించీ సమావేశం జరపాలని చివరకు నిశ్చయించారు.

ఈ చర్చల్లో చిన్న రాజ్యాలకు కూడా స్థానమివ్వాలని ఆస్ట్రేలియా పంపిన సూచనపై చర్చ జరిగింది. నిర్ణయమేమీ తేలలేదు.



బ్రిటిష్ రవాణాసమ్మె జయప్రదంగా ముగిసింది

లండన్, జనవరి 16

రెండువారాలకు పైగా, బ్రహ్మాండంగా సాగిన లండను రవాణా కార్మికులసమ్మె ఈవేళ విజయవంతంగా ముగిసింది. ఈవేళ అధికారులకు, కార్మిక ప్రతినిధులకు మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగా కార్మికులందరూ శనివారంనుండీ పనులలోకి వెళ్ళడానికి అంగీకరించారు. కార్మికుల కోర్కెలను చాలవరకు నెరవేర్చడానికీ, సమ్మె చేసినందుకు ఎవ్వరిమీదా నిర్బంధ చర్యలు తీసుకోకుండా ఉండడానికీ యజమానులు అంగీకరించారు.

25 వేలమంది లండను రవాణా కార్మికులు జీతాలను హెచ్చించాలంటూ యీ సమ్మెను ప్రారంభించారు. సైనికులను ఉపయోగించి సమ్మెను భగ్నం చేయడానికి లేబరు ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ చర్యను ఖండిస్తూ, ఇతర ప్రాంతాల్లోకూడా అనేకమంది కార్మికులు సానుభూతి సమ్మెలు ప్రారంభించారు. ఈ విధంగా ఈ వేళటికి దేశం మొత్తంమీద 60 వేల మంది కార్మికులు సమ్మెలో ఉన్నారు.

1926 లో జరిగిన దేశవ్యాపిత సమ్మె తరువాత జరిగిన గొప్ప సమ్మెల్లో ఇదొకటి.

మొంబాసాలో సమ్మె

ఆఫ్రికన్ కార్మికులపై బ్రిటిష్ నిర్బంధాలు

మొంబాసా, జనవరి 16

మొంబాసా (కెన్యారాష్ట్రంలో ప్రధాన రేవు పట్టణం) లో ఆఫ్రికన్ కార్మికులందరూ గత సోమవారంనుండి జనరల్ స్ట్రయికు చేస్తున్నారు. కార్మికులు కోరింద పరిస్థితులకు తగినట్లు జీతాల హెచ్చింపు, కనీస జీవిత సౌకర్యాలున్నూ. సమ్మెవల్ల ఓడరేవులో పనంతా నిలచిపోయింది. నగరంలో ఒక్క దుకాణంకూడా తెరచిలేదు.

నిన్న బ్రిటిష్ అధికారులు రెండువందల మంది కార్మికులను అరెస్టుచేశారు. ఈవేళ ఏకులారీలతో సాయుధసైనికులను దింపి, పట్టణంలో గస్తీతిప్పుతున్నారు. బ్రిటిష్ నావికులు కొందరు మరతుపాకులు పట్టుకొని కార్మికులను బెదరగొట్టడానికి వీధుల్లో మార్చిచేశారు.

కలకత్తాలో అరెస్టులు జామీనుపై విడుదల

కలకత్తా, జనవరి 15

నిన్న జరిగిన సోదాలలో అరెస్టు చేయబడిన 32 గురిలో రమేష్ బెనర్జీ అనే ఆయనను సాయంకాలం వదిలిపెట్టారు. అబ్దుల్లా రసూల్‌ను మరునాడు కోర్టుకు హాజరు కావాలని చెబుతూ ఆ సాయంకాలమే విడిచిపెట్టారు. మిగిలినవారందరినీ లాల్‌బాగ్ జైలుకి తీసుకెళ్ళి, రెండవ తరగతిలో వుంచారు. వారు అసమ్మతి తెలిపిన మీదట ఒకటవ తరగతిలోకి మార్చారు. కాని, సౌకర్యాలు ఏమీ ఇవ్వలేదు. దానిపై నిర్బంధితులంతా నిరశనవ్రతం ప్రారంభించారు.

మధ్యాహ్నం వారందరినీ కోర్టులో హాజరు పెట్టారు. వారిని లారీలలో కోర్టుకు తీసుకు వెళుతూంటే, దారిపొడుగునా 'బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి,' 'హిందూ-ముస్లిం ఏక్‌హో,' 'కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్' మొదలగు నినాదాల నిచ్చారు కోర్టులో తలొక రు.500ల జామీనుమీదవిడిచిపెట్టారు.

మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సమావేశం

(మా విలేఖరి)

మద్రాసు, జనవరి 16

ఈవేళ ఉదయం మద్రాసుఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీ 3 గంటలసేపు సమావేశమైంది. 29 వ తేదీకి సమావేశం వాయిదావేయబడింది. మద్యపాన నిషేధాన్ని గురించి మాత్రమే చర్చజరిగింది. 9 నెలలనాడు మద్రాసు అసెంబ్లీలో ఈసమస్యపై జరిగిన చర్చవంటిదే ఇప్పుడూ జరిగింది. మద్యపాన నిషేధచట్టాన్ని మరొక 4 జిల్లాలకు వర్తింపజేయాలా, లేక 8 జిల్లాలకు వర్తింపజేయాలా—అనే విషయంపై చర్చ అంతా జరిగింది.

ఎజెండాలోవున్న మిగతా విషయాలు చర్చకురాలేదు. మంత్రుల అభిప్రాయంలో మరొక 4 జిల్లాలకు చట్టం వర్తింపజేయాలన్నట్లు తెలుస్తోంది. ఎన్. ఎస్. వరదాచారి మొదలైనవారు మరొక 8 జిల్లాలకు వర్తింపజేయాలనీ, మిగతా 8 జిల్లాలలో వచ్చే సంవత్సరం అమలు జరగాలనీ వాదించారు.

ప్రతిపక్షులు మాట్లాడుతూ, మంత్రుల ప్లాను ఏమిటో సభముందు పెట్టమనికోరారు. కాని, ప్రకాశంగారు మొదట సభ్యుల అభిప్రాయం చెప్పమన్నారు. కొంతసేపు చర్చ జరిగిన తర్వాత, ఈ సమస్యపై మంత్రివర్గ సమావేశం ఒక నిర్ణయానికి వస్తుందిగనుక, సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటింపబడింది.

మొత్తం 192 సభ్యులలో 128 మంది సమావేశానికి హాజరయారు. కళా వెంకట్రావు, బెజవాడ గోపాలరెడ్డి, మొదలయిన వారు సభకు రాలేదు. కామరాజనాడార్ గ్రూపుకు చెందినవారు కూడా చాలమంది రాలేదు. ప్రధానమైన సమస్య ఏదీ — ఉదాహరణకు బట్టల మిల్లుల విధానం — చర్చింపబడనందున, సభ్యులెవరూ ఉత్సాహంగా సభలో పాల్గొనలేదు. ఒక యం. యల్. ఎ. నాతో ఇలా అన్నాడు:

"ఈవిధంగా, నిజమైన చర్చలు జరగనప్పుడు యీ సమావేశం ఎందుకువేశారో నాకు బోధపడ్డంలేదు. సభ్యులకాలం, సొమ్ము వృధాఅవుతోంది."

ఇలా అకస్మాత్తుగా సమావేశం వాయిదా వేయబడ్డంచూస్తే, సభ్యులు 29వ తేదీ సమావేశానికి తయారవుతున్నారా? అనిపించింది. ఆరోజున మంత్రివర్గం ఉండడమా ఉండకపోవడమా అనే సమస్య తేలిపోతుంది.

బిక్కన పీరాస్వామిగారి స్థానంలో ఎవరిని నియమించేదీకూడ సభలో ప్రకటించలేదు. అలా ప్రకటిస్తామని మొదట అన్నారు.

జమీందారీ విధానపు రద్దు

మద్రాసు అసెంబ్లీలో తీర్మానం

మద్రాసు, జనవరి 16

రివెన్యూమంత్రి కరంత్ మద్రాసు శాసన సభలో ప్రభుత్వం తరపున యీ క్రింది తీర్మానం ప్రవేశ పెట్టబోతూన్నట్లు తెలుస్తోంది:

"ఈరాష్ట్రంలో జమీందారీ విధానం రద్దు కావాలనే సూత్రాన్ని యీ అసెంబ్లీ అంగీకరిస్తూంది. ఇందు కవసరమైనబిల్లు త్వరలో ప్రవేశపెట్టవలసిందనీ, అందులో జమీందార్లకు, యితర దళారీలకు, న్యాయమైన నష్టపరిహారం యిచ్చే నిబంధనకూడా ఉండేటట్లు చూడవలసిందనీ, ప్రభుత్వాన్నికోరుతూంది."

నల్లగొండ కాల్పులు

విచారణకై ప్రభుత్వకమిటీ

హైదరాబాదు, జనవరి 15

నల్లగొండజిల్లాలో లోగడజరిగిన కాల్పుల విషయమై విచారించడానికి నైజాంప్రభుత్వం ఒక కమిటీని నియమించింది పెద్దీ, అక్బర్ అలీఖాన్, రామాచారి ఇందులో సభ్యులు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE